RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -119 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 12 ఫిబ్రవరి 2025

# 21వ శతాబ్దం భారత్‌దే

**మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం**


**సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు**

**ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని,మిగతాది 2లో...

# ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి




## పనుల్లో పారదర్శకత పాటించండి..

**ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు అధికారుల తీరుపై చంద్రబాబు సీరియస్**

అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం,



అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. మిగతా 3లో...

# తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

**కోళ్ల రవాణా జరక్కుండా చర్యలు - బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు**



3లో

# జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు

**విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి**

**-మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు**

**అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం**

**-మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం**

**ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం**

**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**



**అమరావతి**,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మిగతాది 2లో...



# తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన?

**ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం**

**- పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి**

అమరావతి, ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. మిగతాది 2లో...





# జన్మలో రాజకీయాల జోలికి వెళ్లను...


**నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు: చిరంజీవి**

**బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో బ్రహ్మా ఆనందం**

**నేడు హైదరాబాదులో ప్రీ రిలీజ్ ఈవెంట్**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి**

2లో



## ఇద్దరు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

**జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల...**

**గత నెల 22 నుంచి 29 వరకు**

**జేఈఈ మెయిన్ తొలి సెషన్ పరీక్షలు**

**14 మంది విద్యార్థులకు 100 పర్సంటైల్**

**ఏపీకి చెందిన మనోజ్ఞ, తెలంగాణకు**

**చెందిన బనిబ్రతకు 100 పర్సంటైల్**

2లో

# పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు!

**ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే పెద్ద లిక్కర్ స్కాం ఏపీలో జరిగిందన్న సీఎం రమేశ్**

**కాంట్రాక్టులు పొందడం కోసమే రమేశ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడన్న మిథున్ రెడ్డి**

**సీఎం రమేశ్ బీజేపీ కోసం పనిచేస్తున్నట్టుగా లేదంటూ విమర్శలు**



6లో

## కుంభమేళా నుంచి వస్తుండగా

# రోడ్డు ప్రమాదం

**ఏడుగురు హైదరాబాద్ వాసులు మృతి**



# తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

## ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం - పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

(మొదటి పేజి తరువాయి)
ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్టాల్ల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్థ్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తె సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకాశాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతనధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తీ భిన్నమైన సిద్ధాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.

# జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు

(మొదటి పేజి తరువాయి)
'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం



విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళు_న్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.

# తిరుమల లడ్డూపై పదేపదే అబద్ధాల ప్రచారం

### కల్తీ నెయ్యి వాడినట్లు ఎక్కడా రుజువు కాలేదు
### కల్తీ జరిగిందని సిటి నిర్ధారించినట్లుగా తప్పుడు వార్తలు
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ భూమన కరుణాకర్ రెడ్డి




తిరుపతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో సిట్ జరిపిన అరెస్టులకు సంబంధించి రిమాండ్ రిపోర్టుల్లో ఎక్కడా లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు పేర్కొనలేదని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియా.. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి, ఇకనైనా తప్పుడు ప్రచారం ఆపకపోతే దేవదేవుని ఆగ్రహానికి గురవడం ఖాయమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు, ఆలోచనల్లోనే కల్తీ కొవ్వు ఉందని.. లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ జరిగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ చెప్పలేదు. అయినా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియాలో మాత్రం నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారణ జరిగిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీ చేసిన తప్పులపై మాత్రమే సిట్ విచారణ జరిపి రిమాండ్ బాధ్యులను రిమాండ్‌కి తరలించింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఎక్కడా నెయ్యి కల్తీపై మాట్లాడలేదు. టెండర్ల అవకతవకలపై మాత్రమే విచారణ జరుగుతోంది. దానికి సంబంధించే నలుగురిని అరెస్టు చేశారు. కానీ, చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ మీద నిందలు మోపడానికి లడ్డూ తయారీ కోసం పంది కొవ్వును ఉపయోగించారని ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను కించపరిచారు. పవన్ కళ్యాణ్ మరింత ముందుకెళ్లి సనాతన ధర్మ పరిరక్షణ కోసం తానే ఆవిర్భవించినట్టు వేషం కట్టి బిల్డప్ ఇచ్చాడు. తిరుపతిలో పవన్ ముందుకు వెళ్లి పవానంద స్వామి వేషంలో సనాతనధర్మం కోసం నడుం బిగించాను అని, తిరుపతిలో లడ్డూను నీచులు అపవిత్రం చేశారు అని మాట్లాడారు. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూడా కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలే పంపారని డిప్యూటీ సీఎం పవనానంద స్వామి తీవ్రమైన నిరాధార ఆరోపణలు చేశారు..నిజానికి అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల తయారీకి కావాల్సిన నెయ్యిని చంద్రబాబు నియమించిన టీటీడీ బోర్డులోనే సభ్యుడిగా ఉన్న ముంబైకి చెందిన సౌరభ్ బోరా అనే వ్యక్తి సరఫరా చేశాడు. పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణల్లో నిజం ఉంటే ముందుగా ఆ సౌరభ్ బోరాను అరెస్ట్ చేయాలన్నారు. చంద్రబాబు తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా క్షుద్ర రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిని కూడా వాడుకున్నాడని భూమన అన్నారు. నెయ్యి నాణ్యతను నిర్ధారించే పటిష్టమైన వ్యవస్థ టీటీడీలో దశాబ్దాలుగా ఉంది. గత మా వైఎస్సార్సీపీ పాలనలో 2019-24 మధ్య నాణ్యత పరీక్షల్లో విఫలమైన 18 ట్యాంకర్లను వెనక్కి పంపడం జరిగింది. అంతకుముందు కూడా ఇదే విధంగా చంద్రబాబు పాలనలో 2014?19 మధ్య 15 ట్యాంకర్లు తిప్పి పంపించడం జరిగింది. నెయ్యి నాణ్యత టెస్టుల్లో ఫెయిలైతే ట్యాంకర్లను వెనక్కి పంపడమే తప్ప వాడటం అనేది జరగదని అన్నారు. శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని ఈవో శ్యామలరావు చెప్పారు. జూన్ 12, 20, 25, జూలై4న వచ్చిన నెయ్యిని పరిశీలించి టెస్టులు పాసయ్యాక వినియోగానికి పంపించామని, గత సెప్టెంబరు 20న టీటీడీ ఈవో శ్యామలారావు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకా జూలై 6, 12న ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నాలుగు ట్యాంకర్ల శాంపిల్స్ పరీక్షించగా,వనస్పతి ఆయిల్ కలిసిన ఆనవాళ్లు తేలడంతో, ఆ ట్యాంకర్లు వెనక్కి పంపామని చెప్పారు. కాబట్టి, లడ్డూల తయారీలో ఎక్కడా కల్తీ నెయ్యి వాడలేదని స్పష్టంగా తేలిపోయిందని భూమన వివరించారు. మేం ఆరోపణలు చేస్తాం.. వైఎస్సార్‌సీపీ తుడుచుకోవాలి'.. అన్నట్లుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వినాశకాలే విపరీతబుద్ధి అనేలా తొందర్లోనే చంద్రబాబుకి వినాశనం తప్పదని హెచ్చరించారు. సర్వం ఎరిగిన స్వామికి ఆగ్రహం కలిగిస్తే వీరి పీఠాలే కదిలిపోతాయని గుర్తుంచుకోవాలి. వైఎస్సార్సీపీ మీద దాడి చేయడానికి, వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేయడానికి తిరుమల స్వామి వారిని వాడుకోవడం అన్నది చాలా దారుణమైన విషయం. నెయ్యిలో కల్తీ జరిగిందని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధం. ఆవులు తినే ఆహారాన్ని బట్టి రిపోర్టుల్లో తేడాలు రావొచ్చని, మా నివేదిక నూటికి నూరుపాళ్లు ప్రామాణికం కాదని ఎన్డీడీబీ కూడా తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అందుకే ఇకనైనా ఎల్లో మీడియా దేవదేవుని విషయంలో అసత్య ప్రచారం మానుకోవాలని భూమన కరుణాకర్‌రెడ్డి హితవు పలికారు.

# గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

(మొదటి పేజి తరువాయి)
గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇద్దరు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

### జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల...

ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
అఖిల భారత స్థాయిలో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సెంటైల్ సాధించారు. అమ్మాయిల విభాగంలో ఏపీకి చెందిన గుత్తికొండ మనోజ్ఞకు 100 పర్సంటైల్ వచ్చింది. తెలంగాణ విద్యార్థి బనిబ్రత మజీ కూడా 100 పర్సంటైల్ సాధించాడు. మొదటి సెషన్ ఫలితాలకు %https://jeemain.nta.nic.in%/ వెబ్ పోర్టల్ ను సందర్శించాలి. ఈ ఏడాది జనవరి 22 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించడం తెలిసిందే. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షకు 9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్ష జరగనుంది. కాగా, రెండు సెషన్ల నుంచి 2.5 లక్షల మంది విద్యార్థులను జేఈఈ అడ్వాన్స్ కు ఎంపిక చేస్తారు.

# 21వ శతాబ్దం భారత్‌దే

ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

# స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ అండ

### పంచాయితీరాజ్ విభాగం డైరీ ఆవిష్కరణలో జగన్



గుంటూరు,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరకపూడి గాంధీ, కడప మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

# జన్మలో రాజకీయాల జోలికి వెళ్లను...

### నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు: చిరంజీవి
### బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో బ్రహ్మా ఆనందం
### నేడు హైదరాబాదులో ప్రీ రిలీజ్ ఈవెంట్
### ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి

ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బ్రహ్మా ఆనందం. ఇందులో బ్రహ్మానందం తాతగా, రాజా గౌతమ్ ఆయన మనవడిగా నటించారు. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాదులో నిర్వహించగా, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల తన జీవితంలో వచ్చిన మార్పులను వివరించారు.



"ఇక నేను ఎప్పటికీ రాజకీయాల జోలికి వెళ్లను. నా ఆశలు, ఆశయాలు నెరవేర్చడానికి, ప్రజాసేవ చేయడానికి పవన్ కల్యాణ్ ఉన్నాడు... ఇక నేను పూర్తిగా సినిమా రంగానికే అంకితం అవుతాను. ఇటీవల నేను పలువురు పెద్ద రాజకీయ నాయకులను కలుస్తుండడంతో చాలామంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు... రాజకీయంగా నేను ఎలాంటి ముందడుగు వేయడంలేదు. చిత్ర పరిశ్రమలోనే ఉంటాను. రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత నేను ఎంతో ఒత్తిడి అనుభవించాను. నన్ను మాటలు అన్నవాడ్ని, ఏమీ అనని వాడ్ని కూడా తిట్టాల్సి వచ్చేది. ఏం తిట్టాలో కూర్చుని మరీ రాసుకోవాల్సి వచ్చేది. నేను గంభీరంగా మారిపోవడం చూసి ఓ రోజు సురేఖ అడగనే అడిగింది... ఏంటండీ మీరు అసలు నవ్వడమే మానేశారు అంది. నాకే అనిపించింది... నాలోని హాస్య గ్రంథులు దొబ్బేశాయా అనుకున్నాను. కానీ రాజకీయాల నుంచి మళ్లీ సినిమాల్లోకి వచ్చాక నాలోని వినోదం మళ్లీ వచ్చింది" అని చిరంజీవి వివరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 12 ఫిబ్రవరి 2025

# బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

### కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు

### - గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు




అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల



రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు.గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బ్జడెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

# కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, అజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

# అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

### ఇంటి దగ్గర ఉంచి ప్రశ్నించడం సిగ్గుచేటు : అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

........................................................................

# ఫిబ్రవరి 13న పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష.


వెలుగోడు ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
వెలుగోడు స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాములమ్మ జ్ఞాపకార్థం ఫిబ్రవరి 13వ తేదీన పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జి.బి.ఎం పాఠశాల కరస్పాండెంట్ విశ్రాంత ఉపాధ్యాయులు మండ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు .మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ , కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల్లో భయాన్ని పారద్రోలి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ ప్రశ్న పత్రం మేధావుల చేత తయారు చేయబడుతుందని తెలిపారు. ఇందులో మండల స్థాయిలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ ఫయాజ్ అలీఖాన్, ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు.

# ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

### పనుల్లో పారదర్శకత పాటించండి..

### ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు

### అధికారుల తీరుపై చంద్రబాబు సీరియస్



అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

### కోళ్ల రవాణా జరక్కుండా చర్యలు - బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు

సూర్యాపేటఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతున్నాయి. మరీ ముఖ్యంగా.. తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో.. రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్?గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కోళ్ళు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజమానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.2,458.84 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్

బెంగళూరు,
ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అని చెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు.
ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల



వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన HFCL, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బెంగుళూరులో పరిశ్రమలు %డ% వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో %ణతీ. చీ% యువరాజ్, %×ూూ%, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు %డ% వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, %×ుజుడజ%, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, %+శీూ్రా% మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారుల-స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి. భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉంచుతుంది. మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# శ్రీశైలానికి కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు.!

## -అటవీ మార్గంలో గుర్తించిన 12 ప్రదేశాల్లో మౌలిక వసతులు.







ఆంధ్ర ప్రగతి శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11: మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షేడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని... తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# జూపాడు బంగ్లా మండలం తంగడంచ లో ఉద్యాన పంటలు పై రైతులు కు శిక్షణ కార్యక్రమం





జూపాడు బంగ్లా ఆంధ్ర ప్రగతి ఫిబ్రవరి 11:
ఈ కార్యక్రమం లో కేవీకే బనవాసి శాస్త్రవేత్త రాఘవేంద్ర గారు ఉల్లి మిరప, ఉద్యాన పంటలు రైతులకి విత్తనం నుంచి విక్రయం వరకు సమగ్ర యజమాన్యం ఎరువుల యజమాన్యం చీడ పీడల యజమాన్యం సస్యరక్షణ పద్ధతులు రైతులతో చర్చించడం జరిగినది మేలైన యజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు ఉద్యాన అధికారి తేజస్విని మాట్లాడుతూ వివిధ పండ్ల తోటలకి 40 శాతం సబ్సిడీ అందజేస్తున్నారు, ఉల్లి గోదాములకి , మొత్తం ఖర్చు -175000, రైతులకి 50% సబ్సిడీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది , పండ్ల తోటలకు మామిడి, జామ, చీని ప్యాక్ హౌస్ కట్టుకునే రైతులకి - మొత్తం ఖర్చు -4000050% సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం వి హెచ్ ఏ వెంకటేష్, బాలిశ్వర్, సుబేతుల, ఎం పి ఈ ఓ లు కిషోర్, మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈశ్రమ్ కార్డు ను ప్రతి ఒక్క చిరు వ్యాపారీ నమోదు చేసుకోవాలి.

## -అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బసీరున్నిస బేగం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11:
ఉచితంగా ఈశ్రం కార్డు నమోదు కార్యక్రమం అల్ మదాద్ కంప్యూటర్ సెంటరు నందు ఈ నెల19 వ తేదీ బుధవారం ఉదయం పది గంటల నుండి ప్రారంభం జరుగును కావున నంద్యాల జిల్లా లోనీ చిరు వ్యాపారులందరూ నమోదు చేసుకొని ఈశ్రము కార్డు ను పొందాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మేడమ్ బసీరున్నిసా బేగం కోరారు నంద్యాల జిల్లా లోని సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు అందరూ కూడా తప్పనిసరిగా ఈశ్ర మ్ కార్డు నమోదు చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వ పథకం అందాలన్న ఈశ్ర ము కార్డు తప్పనిసరి అవుతుంది కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్డు నమోదుకు ఉచితంగా సహకరిస్తున్న అల్ మాదాద్ కంప్యూటర్ సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. చిరు వ్యాపారుల, సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుమాళ్ళ రహీమ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణము నందు దాదాపు ఐదు వేలు మంది చిరు వ్యాపారులు ఉన్నారని కావున ప్రతి ఒక్క చిరు వ్యాపారుల. తప్పని సరిగా ఈ నెల 19 వ తేదీ శోభా లాడ్జ్ ప్రక్కన గల ఆల్ మదాడ్ కంప్యూటర్ సెంటర్ వద్దకు మీ ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు కు లింక్ ఐన మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని కోరారు. మా కంప్యూటర్ సెంటర్ కు అవకాశం ఇచ్చినందుకు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మేడమ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సమీర్ ,అల్ మద ద్ కంప్యూటర్ సెంటర్ రహంతుల్లా, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ,, పట్టణ ప్రధాన కార్యదర్శి సిద్దయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర పాల్,కార్యదర్శి తిరుమలేశా,సభ్యులు రాముడు,హాషిం భాష,

# పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 11:
ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చెంచు గిరిజన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం మండల కేంద్రంలోని చెంచు కాలనీని స్థానిక శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి తో కలిసి కలెక్టర్ సందర్శించారు. హౌసింగ్ పీడీ హరిహర గోపాల్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు అయ్యాయని మంజూరైన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.39లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుల్లో ఉన్న మహిళలకు 35,000 నుండి లక్ష రూపాయల వరకు గృహాలు నిర్మించుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. పాణ్యం చెంచు కాలనీలో ఇప్పటికే 10 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని... మరో పది గృహాలకు ఎమ్మెల్యే గారితో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గృహాలు మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెంచు కాలనీలో ఇల్లు నిర్మించుకుంటే రోడ్లు, కాలువలు, త్రాగునీటి వసతి, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్ లేని కాలనీవాసులకు ఆధార్ ఇప్పించే మార్గం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థుల కి తాగునిటీ సమస్యను తీర్చినమాజీ ఎమ్మెల్సీ



ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఫిబ్రవరి 11:
కర్నూల్ జిల్లా ఓర్వకల్ మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు లో నెల రోజుల కిందట పర్యటన చేసిన రిటైర్డ్ రాయలసీమ రేంజ్, ఐజి, షేక్ మహమ్మద్ ఇక్బాల్ సందర్శించిన సందర్భంలో షేక్ మహమ్మద్ ఇక్బాల్ దృష్టికి తాగునీటి సమస్య తో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విషయం విద్యార్థులు ఉపాధ్యాయులు తెలియజేశారు. మంగళవారం రోజు పాఠశాల నందు ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ట్యాంకును, కుళాయిలను రిటైర్డ్,రాయలసీమ, రేంజ్,ఐజి, మాజీ ఎమ్మెల్సీ, ,షేక్ మహమ్మద్ ఇక్బాల్ ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీ పి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ వాటర్ ట్యాంకును కుళాయిలను ఏర్పాటుచేసి విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి సహకరించిన రిటైర్డ్ ఐజి ఎక్స్ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కు మరియు ఇదే పాఠశాల పూర్వపు విద్యార్థి గుట్టపాడు సర్పంచ్ శ్రీ మోహన్ రెడ్డి కి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఓర్వకల్లు ఏఎస్ఐ, కర్నూల్ మాజీ కార్పొరేటర్ సురేంద్ర ,పాఠశాల ఉపాధ్యాయులు నాగేంద్రమ్మ, భాస్కర్, చంద్రశేఖర్ రాజు, మురళీకృష్ణ, శివప్రసాద్, హరిప్రసాద్ ,పద్మజ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడమైనది.

# విదేశాల్లో ఉన్నా... ఉన్న ఊరి పై మమకారం..

## -పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 11:ఉన్న ఊరిపై మమకారంతో గ్రామంలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం కంప్యూటర్ ను బహుకరించి తమ ఔదార్యాన్ని చాటుకున్న ఓబులంపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు,ప్రవాస భారతీయులు గౌరు రామకృష్ణారెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి గత నెలలో గ్రామానికి రావడంతో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాబోధన నిమిత్తం ఒక కంప్యూటర్ కావాలని విద్యార్థులు, టీచర్ల అభ్యర్థన మేరకు మాట ఇచ్చిన గౌరు రామకృష్ణారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం గ్రామంలోని జడ్పీహెచ్ పాఠశాలకు కంప్యూటర్ ను అందజేశారు. ఆయన సోదరుడైన గౌరు వెంకట్రామిరెడ్డి పాఠశాలకు కంప్యూటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అశాంతికి కారణం అజ్ఞానమే..ఆత్మ జ్ఞానమే మోక్ష కారకం.

## -శ్రీశ్రీశ్రీ ప్రణవానందగిరి స్వామీజీ.
## -అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ రాజయోగానంద గీతామందిర ద్వాదశ వార్షికోత్సవం.





ఆంధ్ర ప్రగతి పత్తికొండ ఫిబ్రవరి 11:
అశాంతికి కారణం అజ్ఞానమని, ఆత్మ జ్ఞానమే మోక్ష కారకమని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ కరిబసవ రాజేంద్ర మహా స్వామీజీ ఉద్బోధించారు. పత్తికొండ మండలం, పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీరాజయోగానంద గీతామందిరం ద్వాదశ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాంత మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీలు ప్రవచిస్తూ ఈనాడు సమాజానికి ఎదురవుతున్న అనేక సవాళ్ళను అధిగమించాలంటే సనాతన ధర్మ వ్యాప్తియే మార్గమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం శ్రీ ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు ప్రణవానందగిరి స్వామి, ఉరవకొండ గవిమఠము పీఠాధిపతులు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, శంకరానందగిరి సేవాశ్రమము కొక్కెరచేడు శ్రీ గురు చరణానందగిరి మాతాజీ, శ్రీ కాశినాయన అన్నదానఆశ్రమం నిత్యానంద భారతి స్వామి, చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానందగిరి స్వామి, రాయదుర్గం శ్రీ రాజవిద్యానందాశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి, విశాఖపట్నం అనాధీశ్వర పీఠాధిపతులు శ్రీ శివానంద మాతాజీ, శ్రీ చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద, ఉమామహేశ్వర పీఠం మఠాధిపతి మహేశ్వరానందగిరి స్వామి, తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసానంద స్వామి , కార్యదర్శి భీమలింగారెడ్డి, కోశాధికారి కారుమంచెప్ప, వెంకటేశ్వర్లు, హుల్తెన్న , శేఖర్, నాగరాజు తోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా గోమాతకు విశేషపూజలు నిర్వహించి, స్వామీజీలను అందరినీ రెండు వాహనాలలో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు.

# జర్నలిస్టులపై అబ్దుల్ సత్తార్ అసభ్యవ్యాఖ్యలు చేయడం సరికాదు.!

## -పాత్రికేయులపై చేసిన అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యలను ఖండించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11:
విలేకరుల సమావేశం పాత్రికేయులపై సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ వాఖ్యలను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణంలోని రామకృష్ణ కాలేజీ ఆడిటోరియంలో సాయంత్రం నంద్యాల ఏపీడబ్ల్యూజే నాయకులు కండే శ్యాంసుందర్ లాల్ చలం బాబు, మధు, ఉస్మాన్ భాష తదితర జర్నలిస్ట్ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ జర్నలిస్టుపై సభ్య సమాజం తలదించుకునేలా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడారు. ఇటీవల సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ తాను సస్పెండ్ లో ఉండి కార్యాలయంలో వెళ్లి విలేకరి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సభ్య సమాజం తలదించుకునేలా జర్నలిస్టును దూషించడం తప్పని అన్నారు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కూటమి ప్రాంతంలో కొంతమంది ఎమ్మెల్యేలు జర్నలిస్టులపై పలుచోట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటనలు జరిగాయని అన్నారు. అటువంటి ఎమ్మెల్యేల తీరును, వ్యాఖ్యలను ఖండించడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా వారిని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని జర్నలిస్టులపై అనవసర వ్యాఖ్యలు, కక్షపూరితంగా వ్యవహరించరాదని కోరారు. ఒకవేళ జర్నలిస్టులు కక్షపూరితంగా, అసత్యాలు ప్రచారాలు చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, వారిపట్ల సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించడం సరికాదని అన్నారు. జర్నలిస్టులు పొరపాటు చేస్తే తాము వారిని పిలిపించి పొరపాట్లను సవరించుకోవాలని సూచించడం జరుగుతుందన్నారు. ఇటీవల సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ అబ్దుల్ సర్దార్ జర్నలిస్టులకు ప్రత్యక్షంగా క్షమాపణలు చెప్పాలని కోరారు.

# నంద్యాల మున్సిపాలిటీ లో జరిగిన అవినీతిపై సిట్‌తో దర్యాప్తు చేయించాలి..!

**-గత పాలకులు 20 ఏళ్లు దోచుకున్నారు.**

**-ఎం బుక్కులు కాల్చివేశారు. -తీర్మానం పుస్తకాలు మాయమయ్యాయి.**

**-వికలాంగులను దూషిస్తూ,లంచం అడిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.**

**-మున్సిపాలిటీ హస్తవాసి బాగుంది.**

**-హస్తవాసి లో డబ్బు పెడితే...అధికారుల హస్తవాసి నిండుతుంది.**

**-మున్సిపాలిటీ లో అవినీతి నీ ఆధారాలతో బయటపెడతా.!**

**-ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతా.**

**-రాష్ట్రమార్క్ ఫెడ్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాదితులసిరెడ్డి.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11:
నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో గత పాలకులు చేసిన అవినీతిపై సిట్ అధికారితో దర్యాప్తు చేయాలని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు.నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నీ ఆయన ఛాంబర్లో కలిశారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా జరిగిన అవినీతిని ఒక్కొక్కటి చెపుతూ ప్రశ్నల వర్షం కురిపించారు.కమిషనర్ తో మీడియా తో మాట్లాడిన విషయాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్న కోలా నాగరాజు వికలాంగుడు అన్నారు.నాగరాజు నంద్యాలలో పనిచేస్తుండగా వెలుగోదుకు బదిలిచేసారని పేర్కొన్నారు.ఈ విషయం పై కోలా నాగరాజు మున్సిపల్ ఇంజనీర్ గురప్పా యాదవ్ ను కలవడంతో 20 వేలు డబ్బు ఇస్తే ఇక్కడే వుంటావని చెపుతూ కుంటినాకొడకా అని దూషించారని పేర్కొన్నారు.మరో బాధితుడు మహేశ్వర రెడ్డి నీ సైతం ఎం.ఈ. డి. ఈ నాగభూషణం రెడ్డి సైతం 20 వేలు ఇవ్వాలని డైమండ్ చేశారన్నారు.మరో బాధితురాలు సుబ్బమ్మ ఉద్యోగ విషయంతో పాటు సీనియర్ పాత్రికేయుల షరీఫ్ బందువుల డెత్ సర్టిఫికెట్ కోసం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారిని వాణి రెండు నెలలు ఆ కాగితం,,ఈ కాగితం అంటూ రెండు నెలలు తిప్పుకున్నారని,అలాగే శానిటరీ అధికారి మురళీ చావు కబురు చల్లగా చెప్పారన్నారు.నన్ అవెలబులిటీ సర్టిఫికెట్ ఇవ్వను నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అని పెడసరి సమాధానం ఇచ్చారని,మొదట్లోనే చెప్పకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు.నంద్యాలలో ఎందరో మున్సిపల్ అధికారుల వద్దకు వచ్చి అవమానాలు పడుతున్నారని అన్నారు.నంద్యాల మున్సిపల్ అధికారులు ప్రజలకు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం రాష్ట్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి ఇచ్చారని ఈ విషయంపై అధికారుల తో మాట్లాడితే డైరెక్టర్ అయితే ఏంటి,ఎవరైతే నా కేంటి,మా అడ్మినిస్ట్రేషన్ లో తల దూర్చి వద్దు అని ఆ అధికారి అహంకారంతో మాట్లాడారని పేర్కొన్నారు.గత పాలకులు 20 ఏళ్లుగా మున్సిపాలిటీలో రాబందువుల్లా దోచుకున్నారని ఆరోపించారు.2014 లో ఎన్నికల సమయంలో తప్పిదాలు బయటపడతాయని మున్సిపాలిటీ కి చెందిన ఎం బుక్కులు కాల్చివేసారని అన్నారు.కౌన్సిల్ తీర్మానం పుస్తకాలు కనిపించడంలేదని మీకు తెలుసా అని కమిషనర్ ను ప్రశ్నించారు.మున్సిపాలిటీలో 2019 నుంచి 2024 వరకు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం సేకరించిన విధంగా 412 పనులు జరిగాయని మొత్తం 75 కోట్ల 84 లక్షలు పనులు జరిగాయని రికార్డు లో ఉందన్నారు.కొన్ని పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు.ఈ పనులకు సంభందించిన పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.బినామిలతో పనులు చేయకుండా డబ్బులు డ్రా చేశారని అన్నారు.అవినీతి అక్రమాల బయట పడకుండా ఎం బుక్కులు కల్చివేసి తీర్మానాల పుస్తకాలు కనిపించకుండా చేశారని అన్నారు.ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,కొళాయి పన్నులు వసూళ్లు ఆధారాలతో సహా ఎంత వస్తుందో చూపించారు.ప్రస్తుతం మున్సిపాలిటీ లో 630 మంది పని చేస్తున్నవారు ఏ ప్రభుత్వ హయంలో తీసుకున్నారో వివరాలు అడిగారు.ఆప్కాస్,ఏజెన్సీ,ప్రభుత్వం ద్వారా వీరిని నియమించామని కమిషనర్ సమాధానం ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఇంటిలో పనిచేస్తున్న ప్రసాద్, శ్రీను, చెన్ రాయుడు మరి కొంత మంది పనిచేయకున్నా నేటి వరకు జీతాలు ఇస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ఎల్టీపి కి మాత్రమే ఫైల్స్ ఒకే చేస్తారని,మిగతా ఫైల్స్ చేయరనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు.హస్తవాసి బాగుంటే ,మీ హస్తవాసి బాగుంటుందని అన్న దానికి కమిషనర్ చెప్పిన పిట్ట కథకు అందరినీ నవ్వుల్లో ముంచెత్తారు.పట్టణంలో ఎందరో వైద్యులు ఉన్నా ఒక వైద్యుడు హస్తవాసి బాగుంటే ఆయన వద్దకే వెళతారని,ఆ మాదిరిగానే ఎల్ టీ పి హస్తవాసి బాగుందని ఆయన వద్దకే వెళతారేమో అన్న సమాధానానికి అందరినీ నవ్వులతో ముంచెత్తారు.టౌన్ ప్లానింగ్ లో ఏడాదికి 150 ఫైల్స్ వస్తాయని ఎల్ టీ పి లు దాదాపు 40 మందిలో బెటర్ వ్యక్తిని ఎన్నుకొని ఫైల్స్ ఇస్తారని ఆరోపణలపై దృష్టి పెడతానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే అనుచరులు కొందరు పార్కులకు అభివృద్ధి చేశారని లక్షలు,లక్షలు బిల్లులు స్వహాచేసారని పూర్తి వివరాలు అందించాలని అన్నారు.శిల్పా ప్రముఖ అనుచరుడు పద్మశ్రీ సుబ్బారాయుడు కరోనా సమయంలో టిట్కో గృహాల్లో కరోనా సోకిన వారికి మంచి నీళ్ళు అందించారని 2 కోట్ల బిల్లులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.నంద్యాల మున్సిపాలిటీలో అధికారులు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని త్వరలో పూర్తి ఆధారాలతో ఒకొక్కటీ బయట పెడతానని అన్నారు.ప్రస్తుతం పార్కుల చుట్టూ అపరిశుభ్రంగా ఉన్నాయని దోమల భారిన ప్రజలు పడుతున్నా ఫ్యాగింగ్ చేయడంలేదన్నారు,మున్సిపల్ పార్క్ లో చిన్న చిన్న వ్యాపారాలు ఖాళీ చేయించారని,యోగా సెంటర్ పై ఆరోపణలు వస్తె ఎందుకు ఖాళీ చేయించాలేదని టిడిపి నాయకుడు మణికంఠ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.నంద్యాల మున్సిపాలిటీలో ఎందరో మహానుభావులు చైర్మన్లు గా పనిచేశారన్నారు. ఖాదర బాద్ నరసింహారావు



ను రెండవ గాంధీ గా పిలుస్తారని అన్నారు.ఆత్మకూరు నాగభూషణం శెట్టి లాంటి వారు పనిచేసి ప్రజలతో సేహాభాష్ అనిపించుకున్నారని అన్నారు.మంత్రి ఎన్.ఎం.డి.ఫరూఖ్ ఇంత వయసులో సైతం పగలు,రాత్రి అనే భేదం లేకుండా ప్రజల వినూతులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నారని అన్నారు.అధికారులు ప్రజలకు పనులు చేయకుండా లంచాల మత్తులో ఉన్నారని అన్నారు.కనీసం కౌన్సిల్ సభ్యులకు కూడా మర్యాద ఇవ్వడం లేదన్నారు.నంద్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న,జరిగిన దోపిడీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు అధికారులతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే పారిపోయారన్నారు. వారం లోపు అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయపరంగా ముందుకువెళతానని అన్నారు .ఆయన వెంట కూటమి నాయకులు జనసేనా,టిడిపి,బిజెపి నాయకులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం




ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 11: నంద్యాలమండల వ్యవసాయ అధికారి నంద్యాలవారు ప్రసాద రావు పులిమద్ది , భీమవరం గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వాహించడం జరీగింది. ఈ కార్యక్రామంలో వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి అనగా భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అనీ ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని తెలియచేసారు.

**ప్రభుత్వ పథకాలు, అనగా**

1.పీఎం కిసాన్ చెల్లింపులు
2.పంటల భీమా
3.పంట రుణాలపై వడ్డీ రాయితీ
4.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,
5.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,
6.సూక్ష్మసేద్యం పై రాయితీ,
7.పంట రుణాలు
8.పెట్టుబడి సాయం......

తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది అని తెలియచేసారు.

ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడానికి మీ గ్రామాల యందలిరైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి క్రింద తెలుపబడిన డాక్యుమెంట్స్ సమర్పించి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అని తెలియచేసారు.

**కావాల్సిన డాక్యుమెంట్స్:-**

1.ఆధార్ నెంబర్
2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్
3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) అదేవిధంగా రైతిలందరూ ఈ పంట మరియు ఈ కేవైసీ ప్రతీ రైతు రైతు చేయించకోవాలని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.

**-గ్రాచుటీ అమలు చేయాలనీ సిఐటియు డిమాండ్.**


ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11:
రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి అంగన్వాడి వర్కర్స్ సెంటర్లు నిర్వహిస్తున్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి యేసురత్నం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మద్దులు అంగన్వాడి వర్కర్స్ అని వెల్ఫేర్ సీనియర్ నంద్యాల ప్రాజెక్టు నాయకురాలు సునీత నాగరాణి సరస్వతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 వ సంవత్సరం నుండి నేటికీ ప్రభుత్వాలు అంగన్వాడి వర్కర్స్ కు వేతనాలు పెంచలేదు. అంగన్వాడీలు వేతనాల పెంపుదల కోసం ఇతర సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు జూలైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులతో మినిట్స్ కమిటీ ఇచ్చారు. కానీ నేటి వరకు సమస్యలు పరిష్కరించలేరు. ఈ సమస్యల పరిష్కారం కోసమై ఫిబ్రవరి నెల 17వ తారీఖున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లాలో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నాం. ప్రభుత్వం వెంటనే కింది సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.



1. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి గ్రాచుటీ అమలు చేయాలి
2. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి.
3. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలి.
4. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి సాధికారిక సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలి.
5. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కారాల ఖర్చులకు 20 వేల రూపాయలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలి.
6. పెండింగ్లో ఉన్న సెంటర్ హద్దులు టి ఏ బిల్లులు వెంటనే ఇవ్వాలి. అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలి.
7. మెనూ చార్జీలు పెంచాలి ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి వేతనంతో కూడిన మెడికల్ లీవు కనీసం మూడు నెలలు ఇవ్వాలి.
8. ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలి ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లి వందనం పథకాన్ని అమలు చేయాలి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవ ఇవ్వాలి ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రము స్నాక్స్ ఇవ్వాలి.
9. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి.
10. శ్రీమంతాలు అన్నప్రాసన ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నాయి. వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలి. పై డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
11. ఐసిడిఎస్ సూపర్ రెండెంట్ శమంతకమణి గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

## జగన్ ఇంటి ముందు అగ్ని ప్రమాదం.. మరోసారి నోటీసులిచ్చిన పోలీసులు

ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
ఎపిలోని గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసిపి అధినేత జగన్ ఇంటి ముందు జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సిసి ఫుటేజ్ ఇవ్వాలని రెండ్రోజుల క్రితం ఆ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తికి నోటీసులు ఇచ్చారు. తమ వద్ద ఎలాంటి సిసిటివి ఫుటేజ్ లేదని నారాయణమూర్తి తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని పోలీసులు మంగళవారం మరోసారి నోటీసులు ఇచ్చారు. వ్యక్తిగతంగా హాజరై సిసి కెమెరాలు వివరాలు ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## సిఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ

### ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి




హైదరాబాద్,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

-----------------

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

### లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఃూగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.


## ఏపీలో వీఐపీల భద్రతకు చర్యలు..

### బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు



అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హెూం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు : ప్రతిపాటి పుల్లారావు



అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్టం గత ఐదేళ్లు చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

### హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం

### విచారణ చేపడతామన్న ధర్మసనం.... కేసు ఎప్రిల్ 4కు వాయిదా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక



విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

## రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

### ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

అమరావతి,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు.



సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

## పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు!

ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
ఏపీలో లిక్కర్ స్కాం పార్లమెంటులో వాడివేడి చర్చకు దారితీసింది. గత ఐదేళ్ల పాలనలో భారీ కుంభకోణం జరిగిందని, ఢిల్లీ లిక్కర్ స్కాంను మించి పదిరెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఆరోపించారు. ఆయనకు కౌంటరుగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కూడా తీవ్ర విమర్శలు చేయడంతో లోక్ సభలో కాసేపు లిక్కర్ మంటలు చెలరేగాయి. లోక్ సభ జీరో అవర్ లో మాట్లాడిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్.. ఏపీ లిక్కర్ స్కాంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య వైసీపీ పూర్తిగా లిక్కర్ విధానాన్ని మార్చివేసిందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేయడమే కాకుండా, పూర్తిగా నగదు



రూపంలోనే విక్రయాలు జరిగాయని ఆరోపించారు. ఆయన మాట్లాడుతుండగా, జోక్యం చేసుకున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. సీఎం రమేశ్ బీజేపీ కోసం కాకుండా టీడీపీకి పనిచేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు దక్కించుకునేందుకు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో లిక్కర్ స్కాంపై చర్చ జరగడంతో దేశవ్యాప్తంగా ఈ ఇష్యూ సంచలనం అవుతోంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ ను నియమించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలోని కొందరు కీలక ప్రజాప్రతినిధులకు ఈ స్కాంలో పాత్ర ఉందని టీడీపీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. నేడో రేపో ఈ కేసులో అరెస్టులు ఉంటాయని చెబుతుండగా, ఏకంగా పార్లమెంట్ వేదికగా చర్చ జరగడం ఆసక్తికరంగా మారింది. లిక్కర్ స్కాంలో రూ.3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## కుంభమేళా నుంచి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### ఏడుగురు హైదరాబాద్ వాసులు మృతి

### ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హీరో సాయి ధరమ్ తేజ్

**-ప్రతి అనుభవమూ జీవితంలో ఒక గుణపాఠమే: సాయి ధరమ్ తేజ్.**

**-మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ ని ఆహ్వానించిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య.**

**-హెల్మెంట్ వాడకంపై సినీ హీరో అవగాహన కల్పించడం సంతోషదాయకం : మైలేరి మల్లయ్య.**







ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 11: వాహనదారులకు హెల్మెట్ వాడకంపై సినీ హీరో సాయి ధర్మతేజ్ అవగాహన కల్పించడం సంతోషించదగ్గ విషయమని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం సినీ హీరో సాయి దుర్గతేజ్ అహోబిలం లక్ష్మినరసింహ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయిధర్మతేజ్ మాట్లాడుతూ ఆలయ పూజారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనను కలిసిన ఆళ్లగడ్డ నియోజవర్గ జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య అనంతరం విలేకరులతో మాట్లాడారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంవల్ల ప్రతిఒక్కరు క్షేమంగా గమ్యస్థానాలు చేరుకోవచ్చని చెప్పారన్నారు. సినీ హీరో సాయి ధర్మతేజ్ గత 2021 సంవత్సరంలో మోటార్ సైకిల్ స్కిడ్ కావడంతో రోడ్డు ప్రమాదంలో గాయపడినప్పుడు హెల్మెంట్ కాపాడిందని అన్నారన్నారు. హెల్మెంట్ పెట్టుకుని డ్రైవ్ చేయకుంటే సాయి ధర్మ తేజ్ నేడు మన మధ్యన ఉండేవారు కాదని, ఆ భగవంతుడి ఆశీస్సులతో హెల్మెంట్ వాడడంతో క్షేమంగా భయటపడ్డానని తెలిపారు. ఆయన అనుభవాలను తెలియజేసి ప్రజలకు హెల్మెంట్ వాడకంపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి అనుభవమూ జీవితంలో ఒక గుణపాఠమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు అంజి, జనసేన నాయకులు రాము, ప్రేమ్ కుమార్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, నరేంద్ర యాదవ్, మాబుహుస్సేన్, రామ్ చరణ్ యువత కర్నూలు జిల్లా అధ్యక్షులు రవి, పిడతతల సుధాకర్, మైలారు శ్రీరాములు, దేవా ఆంజనేయులు, జనసేన, టిడిపి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి కంపు కొడుతున్న నంద్యాల మున్సిపాలిటి

**-మున్సిపల్ సిబ్బంది ధనదాహానికి ఇంకెంతమంది బలి కావాలి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11:
నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని అంగవైకల్యం పేరుతో దూషించి 20వేలు లంచంగా ఇవ్వాలని మున్సిపల్ ఇంజినీర్ గుర్రప్ప యాదవ్ డిమాండ్ చేయడం జరిగిందని బాధితుడు అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము.నాడు కార్గిల్ వీరుడు దౌలత్ ఖాన్ విషయంలో మున్సిపల్ సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోని మున్సిపల్ కమీషనర్. మున్సిపాలిటిని చక్కదిద్దడంలో విఫలమైన ఇంటిపెద్ద మున్సిపల్ కమీషనర్ గా ఇంకా ఉద్యోగంలో ఉండి జీతంగా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగ పరచడం తప్పా.... ఆయన వల్ల నంద్యాల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని యస్.డి.పి.ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్‌హుస్సేన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.అలాగే ఎస్ డి పి ఐ అసెంబ్లీ కోశాధికారి హనీఫ్ మాట్లాడుతూ లంచం అనే వ్యసనానికి నంద్యాల మున్సిపాలిటీ బానిసగా మారిందని ప్రజల పట్ల తమ తీరును మార్చుకోని పక్షంలో సరియైన మందును యస్.డి.పి.ఐ పార్టీగా నంద్యాల మున్సిపాలిటీకి ఇచ్చి రోగ నివారణ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కరిముల్లా సమీవుల్లా మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ విద్యార్థులు.

**-విద్యార్థులను అభినందించిన శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మరియు ప్రిన్సిపల్ రమ్య రెడ్డి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 11: ఈనెల 9వ తారీకున ఆళ్లగడ్డ యందు నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల యందు నంద్యాల శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించి ఈనెల 21 ,22 ,23 తారీకు లయందు తిరుపతి జిల్లా చంద్రగిరిలో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ముదావహం అన్నారు. తమ విద్యార్థులు ఎలాంటి రాష్ట్రస్థాయి పోటీలకు మాత్రమే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపిక అయ్యేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇలాంటి క్రీడలు శారీరక మానసిక వల్లశాలతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ విషయంలో ఎంతో సహాయపడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రమ్య రెడ్డి గారు విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడివేముల మండల సర్వ సభ్య సమావేశం



**పాణ్యం**ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,గడివేముల MPDO ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రియతమ నాయకురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాణ్యం మండల ZPTC, MPP గడివేముల మండల తహసీల్దార్ వెంకట రమణ , MDO గుప్తా ,ఎస్సై నాగార్జున రెడ్డి ఇంకా మండలంలోని పలువురు సర్పంచులు,ఎంపీటీసీ లు, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి బాలిక ఎన్ మతీనా కు అభినందనలు

**ఎస్.శ్యామ్యూల్ పాల్‌జిల్లా విద్యాశాఖాధికారికర్నూలు**



**కర్నూలు**ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ వెలువరిస్తున్న మనబడి మాసపత్రికలో కర్నూలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) కు చెందిన 10వ తరగతి బాలిక ఎన్. మతీనా కవిత ప్రచురితమవడం పట్ల విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలియజేయడమైనది. ఉర్దూ మాధ్యమానికి సంబంధించిన ఉన్నత పాఠశాలలో రెండో మధ్యమంగా తెలుగు చదివి తెలుగు భాషా సాహిత్యాలలో ప్రతిభ కనబరచడం విశేషం. ఇందుకు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. మన ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన పత్రిక మనబడిలో మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షిస్తున్నాను..

# ఎపి ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న టిడిపి

**టిడిపి తీరుపై మండిపడ్డ వైకాపా ఎంపిలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుంని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురుమూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. ’150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు.ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ఎ÷-లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలని సూచించారు. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం అని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదని మిథున్‌రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుందని, కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలన్నారు. రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దని హితవు పలికారు. మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని మరో పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీక ఇవ్వడం లేదని, టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదని గుర్తించాలన్నారు. పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలని, కానీ టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారరని అన్నారు. మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదుపోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం అన్నారు. ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు. రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది. ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారని వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారని ఆరోపించారు. 25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారని అన్నారు. పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది. రూ. 57 వేలకోట్లకు గాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు.27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారని అన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు. దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు.చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు. 9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకో వాలని గురుమూర్తి అన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు. ప్రజాస్వా మ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది . పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దన్నారు. సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారని గొల్లబాబూరావు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు. ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు. వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు. రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం. తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని అన్నారు. ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం అని మేడ రఘునాథ్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి. తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరారు. పార్లమెంటులో ఏపీ పరువు తీయొద్దు. సాధ్యమైనంత ఎక్కువగా ఏపీకి నిధులు వెళ్లేలా మేమే చొరవ తీసుకుంటున్నాం. వ్యక్తిగత విమర్శలుమాని, రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ ఎంపీలు పనిచేయాల న్నారు.

# చదువుల రామయ్య కాలనీలో వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలి: సిపిఐ



కర్నూలు ఫిబ్రవరి 11 ఆంధ్ర ప్రగతి :
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ లో ని స్పందన కార్యక్రమం లో మున్సిపల్ అదనపు కమిషనర్ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది కలిసిన వారి లో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్ శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న నగర్ నాయకులు రంగన్న నాగరాజు శివ రాముడు తదితరులు కమీషనర్ను కలిసిన వారిలో ఉన్నారు కర్నూల్ నగర మున్సిపల్ కార్పొరేషన్ లోని 20 వార్డులో కళావతి నగర్ వెనుక భాగంలో ఉన్న చదువుల రామయ్య కాలనీ లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలి వీధుల వెంట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతూ ప్రజలు తిరుగుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని కమిషనర్ను కోరగా తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేస్తామని కమిషనర్ను కలిసిన సిపిఐ నాయకులు హామీ ఇవ్వడం జరిగినది

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పిచ్చెకించిన ఎన్టీఆర్

## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం




విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్



అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



# హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.






# ప్రభాస్ విడుదల చేసిన 'బ్రహ్మ ఆనందం' ట్రైలర్

కొంత విరామం తరువాత, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఆయన కుమారుడు రాజా గౌతమ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే... మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రాహుల్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల హీరో ప్రభాస్ విడుదల చేశారు.ట్రైలర్‌ను చూస్తే ఇది ఒక భావోద్వేగభరితమైన చిత్రంగా అనిపిస్తుంది. నాటక కళాకారుడు కావాలనుకునే ఒక యువకుడికి కొంత డబ్బు అవసరం అవుతుంది. అనుకోకుండా ఒక వృద్ధుడు తనకు మనవడిగా ఉంటే ఆరు ఎకరాల పొలం ఇస్తానని చెబుతాడు. అయితే తనతో ఉన్న పది రోజులు తన స్వార్థం కోసమే కాకుండా ఇతరుల మేలు కోసం కూడా ఆలోచించాలనే షరతు పెడతాడు. ఆ తరువాత ఏం జరిగిందనేది ఆసక్తికరంగా ఉంది. భావోద్వేగంతో పాటు వినోదం కూడా ఈ చిత్రంలో జోడించినట్లు కనిపిస్తుంది. మీరు కూడా ఈ ట్రైలర్‌పై ఒక లుక్కేయండి.

# సంజయ్ దత్ కు రూ. 72 కోట్ల ఆస్తి రాసిచ్చి చనిపోయిన మహిళా వీరాభిమాని



సినీ హీరోలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. అభిమాన హీరోల కోసం కొట్టుకోవడం కూడా చూస్తుంటాం. తమ హీరోల సినిమాలు విడుదలైతే ఫ్లెక్సీలు కట్టడం, పాలాభిషేకాలు చేయడం కూడా సాధారణ విషయమే కానీ, తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడైనా విన్నామా...? కానీ, ఇది జరిగింది. విషయం తెలిసిన ఆ హీరో చలించిపోయారు.వివరాల్లోకి వెళితే... ముంబైకి చెందిన నిషా పాటిల్ కు బాలీవుడ్ హీరో సంజయ్ దత్ అంటే విపరీతమైన అభిమానం. తొలి నుంచి కూడా ఆయనను అభిమానిస్తోంది. ఆయన ప్రతి సినిమాను లెక్కలేనన్ని సార్లు చూసింది. ఇటీవలే ఆమె కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు కాగా... ఆమె పేరిట దాదాపు రూ. 72 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. తనకు చివరి రోజులు దగ్గర పడుతున్నాయనే విషయాన్ని గ్రహించిన నిషా పాటిల్... 2018లోనే తన ఆస్తి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్ దత్ కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్ దత్ ఇంటికి వచ్చాయి. విషయం తెలిసిన సంజయ్ దత్ షాక్ కు గురయ్యారు. పరిచయం లేని వ్యక్తి ఆస్తి రాసివ్వడం చూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్ దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్ టీమ్ కు సూచించారు. ఇంత గొప్ప అభిమానిని కలవలేకపోవడం బాధగా ఉందని చెప్పారు. కనీసం ఆమె కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని అన్నారు.

# 'తండేల్' పైరసీదారులకు అల్లు అరవింద్ హెచ్చరికలు



'తండేల్' చిత్రాన్ని పైరసీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ చిత్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు హెచ్చరించారు. ఇటీవల ఓ ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ఆ పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణమని, చిత్ర విజయాన్ని ఆస్వాదించే సమయంలో ఇదొక ప్రతిబంధకం అయిందని అల్లు అరవింద్, బన్నీ వాసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ, కొందరు తెలిసి, మరి కొందరు తెలియక ఇలా సినిమాలను పైరసీ చేస్తున్నారని, వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపులలో ఆ లింక్స్ ను ఫార్వర్డ్ చేస్తున్నారని, అలా పైరసీ చేస్తున్న వారిని, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతున్నామని, వాళ్లంతా జైలుకు వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫిల్మ్ ఛాంబర్ చర్యల వల్ల కొన్ని ఏళ్లుగా సినిమా పైరసీ జరగడం లేదని, అయితే రెండు నెలల నుంచి మళ్లీ ఈ రాక్షసి విరుచుకుపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'గేమ్‌ఛేంజర్'ను ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారన్నారు. చాలా ప్రయత్నాలు చేసి లింక్‌లు తొలగించినట్లుగా వివరించారు. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పని చేస్తుంటారని అల్లు అరవింద్ చెప్పారు. సోషల్ మీడియాలో పెట్టిన వారు, ఫార్వర్డ్ చేస్తున్నవారి సమాచారాన్ని సైబర్ క్రైమ్ విభాగం దృష్టికి తీసుకెళ్లామని, వారందరినీ అరెస్టు చేయిస్తామని తెలిపారు. నాగచైతన్య %-% సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రమే 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు.